నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

14నజడ్చర్ల లో జరిగే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ వెంకటేష్ కె రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జిల్లా శాఖ మహాసభలు డిసెంబర్ 14న జడ్చర్ల పట్టణంలోని మండల పరిషత్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ మహాసభలను పురస్కరించుకొని శనివారం ఉదయం భారత రాజ్యాంగం-విద్య-సవాళ్లు అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ముఖ్య వక్తగా ప్రముఖ విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ , టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య,రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

టీఎస్ యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ- మిడ్జిల్



జడ్చర్ల పట్టణంలో ఈ నెల డిసెంబర్ 14న ఎంపీడీవో కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ 6 వ మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటయ్య పిలుపు నిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సుధాకర్ తో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మేధావులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ,టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ముఖ్యఅతిథిగా హజరు కానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మిడ్జిల్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి , వస్పుల్ హెచ్‌ఎం వెంకటయ్య బోయినపల్లి హెచ్‌ఎం దేవ్యా,టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె. రమేష్ ఉపాధ్యాయులు రాజేందర్ గౌడ్, కొట్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజేఐ జేయూ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ మిడ్జిల్

టీయూడబ్ల్యూజేఐ జేయూ మండల కమిటీని నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎంపీటీవో సమావేశం మందిరంలో ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మహేష్‌కుమార్, ఆంధ్రజ్యోతి, గౌరవ అధ్యక్షులుగా బరిగల వెంకటయ్య వెలుగు దినపత్రిక,ప్రధాన కార్యదర్శి అశోక్‌సత్యవార్త, కోశాధికారి మారేపల్లి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు పరంజ్యోతి వార్త దినపత్రిక, భీమ్ రాజ్ తెలంగాణ ఎక్స్‌ప్రెస్, కార్యదర్శులు పి శేఖర్ పయనించే సూర్యుడు దినపత్రిక, నందు అక్షర జ్యోతి , వై శ్రీనివాసులు మన ఊరు , శీను నాయక్ లోకల్ గైడ్, సభ్యులు బాల నారాయణ పద్మ క్రాంతి , కేశవ్ సూర్య వెలుగు, నిస్సార్ దిశా, ఎం రాఘవేందర్ ఈనాడు,నిరంజన్‌సూర్య, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన కమిటీని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నియోజక వర్గం తాలూకా కోశాధికారి పాలాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తా

- ఎంపీడీఓ జయరాం నాయక్



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని 54 గ్రామ పంచాయతీలు 454 వార్డులుగా విభజించారు. ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి బూతులెవెల్ అధికారులకు అందజేశామని తెలిపారు.వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మండలంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో జయరాంనాయక్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని సూచించారు. ఈకార్యక్రమంలోఎంపీఓ బద్రునాయక్ సూపరింటెండెంట్ గోవిందరెడ్డి,నాయకులు శాంతయ్య రామకృష్ణ శ్రీనివాస్ ఉన్నారు.

శుద్ధిచేసిన నీళ్లతోనే ప్రజలకు ఆరోగ్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ-మిడ్జిల్

శుద్ధి చేసిన నీటిని తాగితేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్ ఉపాధ్యాయులు బాల్ శంకర్, మెగా న్యూస్ రాఘవేందర్, ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు, స్థానిక నాయకులతో కలిసి అవయ్‌వాటర్ ప్యూరిఫై అందజేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛమైన నీరు తాగేందుకు దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీగౌస్,గ్రామపెద్దలు బాల్‌రెడ్డి,వెంకటయ్య,రాఘవేందర్, మల్లికార్జున్‌రెడ్డి,సత్యంగౌడ్,జహంగీర్,అశోక్,రామ్‌గౌడ్,పర్వతాలు,శివ ,తదితరులు ఉన్నారు.

నిధుల వినియోగంపై కేంద్ర బృందం పరిశీలన



నవతెలంగాణ-మిడ్జిల్

15 ఆర్థిక సంఘం నిధులు వినియోగంపై మండలంలోని మల్లాపూర్ , వెల్గొమ్ముల, బైరంపల్లి, దోనూర్, మంగళగడ్డ తాండ, గ్రామపంచాయతీలలో కేంద్ర బృందం ప్రతినిధులు శ్రీకాంత్, రవికుమార్ గురువారం పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి పనులు చేయాలని ఆయా గ్రామాలలోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రజల అవసరాల కోసం అధికారులు పనిచేయాలని సూచించారు. 15ఆర్థిక సంఘం నిధులు ప్రజలు సద్వినియోగం సూచించారు. గ్రామంలో గ్రామఅభివృద్ధి కోసం ఎలాంటి పనులు చేయాలని ప్రజలు అధికారులకు దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఎంపీ ఓ జగదీష్, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్ , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వెంకటేష్, సత్యనారాయణ, రాజశ్రీ, నాగేందర్ పాల్గొన్నారు.

ఆడపిల్లలకు షీ టీమ్ భరోసా

నవ తెలంగాణ మహబూబ్ నగర్

కళాశాలలకు ఆఫీసులకు వెళ్లి అమ్మాయిలు మహిళలకు షీ టీం భరోసా కల్పిస్తుందని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. గురు వారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీటీమ్ , భరోసా టీమ్ సభ్యులతో వాగ్దేవి జూనియర్ కాలేజ్, లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా డీఎస్పీ మాట్లాడుతూ షీ టీమ్ అంటే ఏమిటి అది ఎలా పని పనిచేస్తుందని, అది వారికి ఎలా ఉపయోగ పడుతుందన్నారు. ఈవ్ టీజింగ్ సోషల్ మీడియా వేధింపులను పెంచడం, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్ పోస్కో చట్టం పని వేధింపులు, మంచి టచ్ చెడు టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ షీటీమ్ ఎల్లప్పుడూ భరోసా కల్పిస్తుందన్నారు.ఎక్కడైనా సమస్యలు ఉంటే అత్యవసరంగా 100 డైల్, షీటీమ్ నంబర్ 8712659365ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ,ఏజాజుద్దీన్, భరోసా ఇన్చార్జి డబ్ల్యు ఎస్ఐ సుజాత,షీటీం సభ్యులు,కళాశాల కళాస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి పాల్గొన్నారు.



వసతి గృహాల విద్యార్థులకు మెనూ పెంపు

- 14న అమలు క్రమం ఘనంగా నిర్వహించాలి
- అధికారులకు కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా మెనూ అమలు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈ నెల 14న డైట్ చార్జీల పెంపు మెనూ అమలు ప్రారంభ కార్యక్రమం నిర్వహణ, గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదు పాయాలపై ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, వసతి గృహాల సంక్షేమ అధి కారులు, సంక్షేమ శాఖల శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు భారీగా పెంచినట్లు,పెంచిన



చార్జీల కనుగుణంగా డైట్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.

ఈ నెల 14 న జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాల లు,సంక్షేమ వసతి గృహాల్లో మెనూ అమలు పై ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఆల్‌ఇండియా సర్వీస్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ప్రతిహాస్టల్,గురుకుల పాఠశాలకు ముఖ్య అతిథులుగా అధికారులను నియమించినట్లు తెలిపారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు, ముఖ్యంగా తల్లి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందని పేర్కొన్నారు.గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.జిల్లాలో జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలలో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శంఖు స్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు వచ్చాయి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించిన కవులు కళాకారులకు గురువారం ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ట్రైకార్ కార్యాలయంలో ఉద్యమకారుల సమక్షం లో మరోసారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మాన గ్రహీతలను ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రమించిన పలువురు కవులను కళాకారులను గురువారం మళ్లీ ఒకసారి ట్రైకార్ కార్యాలయం లో సన్మానించుకోవడం సంతోషంగా ఉందని కవులను కళాకారులను సన్మానిం చుకోవడం మన తెలంగాణ తల్లిని సన్మానించుకున్నట్లే ఉందన్నారు. కవులను కళాకారులను సన్మానించి గౌరవించుకోవడం మన సంప్రదాయమన్నారు.ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గురువారం ట్రైకార్ కార్యాలయం లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపి, తెలంగాణ కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేసిన కవులను కళాకారులను తెలంగాణ ఉద్యమకారుల సమక్షం లో మరోసారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను అభినందిస్తున్నానని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యక్తి పూజకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చిందని ఎప్పుడు కూడా ఇలాంటి మంచి



ఆలోచనలు చేయలేదని ఆయన అన్నారు.కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అద్దంకి దయాకర్, అందెశ్రీ, అశోక్ తేజ, పాశం యాదగిరి, సూర్యం, జయరాజు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినంధనలు



నవతెలంగాణ- రాజాపూర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఫాతిమ విద్యలయంలో నిర్వహిస్తున్న రాజ్య స్థరియా బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని జిల్లా స్థాయిలో ఇన్సెర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని మొదటి రోజు చక్కటి ప్రదర్శన తెలిపారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సివేంద్ర ప్రతాప్ విద్యార్థులు నిర్వహించిన స్మార్ట్ డ్రైవింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థి ఓం కుమారి, మహేందర్ మాట్లాడుతూ స్మార్ట్ డ్రైవింగ్ గురించి తెలుసుకున్నారు.తాగి వాహనము నడవడం కానీ వాహనాలు నడుపుతూ నిద్రపోయే సందర్భంలో కానీ పొగ తాగుతూ వాహనం నడుపుతూ ఇలా చేయడం ద్వారా స్మార్ట్ డ్రైవింగ్ ద్వారా వాహనాలు ముందుకు పోవడం జరుగదన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సివేంద్ర ప్రతాప్ ,డీఈఓ ప్రవీణ్ పాఠశాల విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటివి ఇంకా ఎన్నో తయారు చేసి పాఠశాలలో మరియు గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రదర్శనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావ్,సెన్స్ టీచర్స్ శ్రీనివాస్ ,శ్యాంసుందర్,సతీష్ మరియు విద్యార్థులు ఓం కుమారి,జశ్వంత్,మహేందర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

14న సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర తొలి మహాసభలు

మహబూబ్ నగర్ : తెలుగు సాహిత్యకారులు విద్వేషాలు లేని సమాజం కోసం, మానవీయ విలువల కోసం గత సంవత్సరం ఆగస్టు నెలలో రాష్ట్రస్థాయి సమూహ సెక్యులర్ రచయితల ఫోరం ఏర్పాటు చేసుకొని ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తొలి మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం సంఘం నాయకులు గురువారం ప్రకటించారు. ఈ క్రమంలో వరంగల్, నలగొండ తదితర జిల్లాలలో సదస్సుల ద్వారా,సమావేశాల ద్వారా లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి కోసం సాహిత్య రంగంలో కృషి చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ పట్టణంలో ఈనెల 14న రాష్ట్ర తొలి మహాసభలు నిర్వహించడానికి సమూహ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. స్థానిక క్రౌన్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10గంటల నుంచి మహాసభలు ప్రారంభమవుతాయని సమూహ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం బాధ్యులు ఎం.రాఘవాచారి, కే లక్ష్మణ్ గౌడ్, ఎస్.జగపతి రావు, హనీఫ్ అహ్మద్, వామన్ కుమార్ ఖలీల్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభోపన్యాసం చేస్తారని తెలిపారు. ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం ముఖ్య అతిథులుగా పాల్గొని కీలక ఉపన్యాసం చేస్తారన్నారు. వక్తలుగా ప్రముఖ కవి స్కై బాబా, ప్రొఫెసర్ చింతకింది కాసిం,మెట్టు రవీందర్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహె, పాల్గొంటారని వారు తెలిపారు. నూరాఫాతి, జన జ్వాల, ఉదయమిత్ర, ఇక్బాల్ పాషా, సతీష్ బైరెడ్డి, కస్తూరి ప్రభాకర్, గుడిపల్లి నిరంజన్, నరేష్ కుమార్ సూఫీ, వనభట్ల సుబ్బయ్య, పరిమళ్ , కేసి. వెంకటేష్ పాల్గొంటారని వారు తెలిపారు.

రాజునాయక్ ,జయరాం నాయక్ కు ఘన సన్మానం

నవతెలంగాణ నవాబ్ పేట..

గత పది సంవత్సరాల క్రితం కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఆతర్వాత మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారని, నవాబుపేట ఎంఈఓగా చెరగని ముద్ర వేసుకున్న ఎంఈఓ రాజు నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతన ఎంఈఓ నాగ్య నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి కంటే పవిత్రమైన వృత్తి ఏదీ లేదని ఉపాధ్యాయునిగా పనిచేయడం పూర్వజన్మ సుకృతమని కొనియాడారు.ఈ వృత్తి ఎందరో విద్యార్థులను ప్రయోజ



కులుగా తీర్చిదిద్దిన ఘనత దక్కుతుంది అని అలాంటి భాగ్యం ఎంఈఓ రాజునాయక్‌కు వరించింది అని కొనియాడారు.మండల విద్యాశాఖాధికారిగా రాజునాయక్ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ సన్మోత్సవంలో తనకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఉపాధ్యాయ బృందానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలో గత పది సంవత్సరాల క్రితం కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఆతర్వాత మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి విద్యా వ్యవస్థను బలోపేతం కోసం కృషి చేసారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాటలకు నృత్యం చేస్తూ అలరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం శ్రీనివాస్ దశరథ్ నాయక్ రాములు యాదయ్య భూపతి సింగ్ శ్యాం సుందర్ రెడ్డి సదాశివుడు అయూబ్ రవి శంకర్ రమేష్ సుధీర్ గంగాధర్ నర్మద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులుగా కేతావత్ రఘు నాయక్ నియామకం



- గిరిజన జాతి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి
- సభావట్ శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ -రాజాపూర్

కేతావత్ రఘు నాయక్ కు నియామక పత్రం అందజేత. ఈరోజు సేవాలాల్ సేన హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షు లుగా కేతావత్ రఘు నాయక్ నీ నియామక పత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సభావట్ శ్రీనివాస్ నాయక్ మాట్లా డుతూ గిరిజన జాతి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సేవా లాల్ సేన ఇన్చార్జి గోపి రాథోడ్ సభావట్ కృష్ణా నాయక్ రమేష్‌నాయక్ ,బానోత్ హరికృష్ణ నాయక్, రవినాయక్ లు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

-మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని క్రీడా రంగాలలో రాణించాలని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలను మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి క్రీడాకారులే దేశ స్థాయికి ఎంతోమంది క్రీడాకారులు ఎదిగారని ప్రతి విద్యార్థి కూడా చిన్నతనం నుండి ఆట పోటీలలో పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు క్రీడా రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన



క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికై గ్రామానికి మండలానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. గెలుపు ఓటమిలో సమనం సమా నంగా తీసుకోవాలని ఓడిపోయినామని బాధపడ కుండా గెలుపు కోసం నిరంతరం క్రీడారంగాలు కష్టపడాలని సూచించారు. ప్రతి విద్యార్థి కూడా తనకు నచ్చిన క్రీడను ఎన్నుకొని ప్రతిరోజు ప్రాక్టీస్ చేయాలని పేర్కొన్నారు. క్రీడాకారులను కూడా ఉపాధ్యాయులకు గుర్తించి మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగే విధంగా క్రీడలలో నైపుణ్యత నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు రాజు, ఎంపీడీవో, గీతాంజలి, మండల విద్యాధికారి సుధాకర్, మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాలయ్య, వెంకటయ్య, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్ రెడ్డి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సరస్వతి, వెంకటయ్య ఉపాధ్యాయులు రాజేందర్ గౌడ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం డిసెంబర్ 13, 2024 www.navatelangana.com

పోలీసు కార్యాలయ పరిపాలన అధికారిగా వి. సుందరమ్మ

నవతెలంగాణ వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన, అధికారిగా ఎవో వి సుందరమ్మ ,(సునంద) పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈమె జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లిలో పదవ బెటాలియన్ లో పర్యవేక్షణ అధికారిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారిగా బదిలీపై వచ్చారు గురువారం ఆమె వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని జాతరమైదానంలోని సీఎం కప్ క్రీడలు సందర్భంగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలు కాబట్టి వాలీబాల్ ,రన్నింగ్,ఖో ఖో క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమా,ర్ మండల విద్యాధికారి బాలరాజు పిటీలు బహుమతులు ఇవ్వడం జరిగింది. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక సమస్యల నివారణపై అవగాహన



నవతెలంగాణ వనపర్తి రూరల్

విద్యార్థులకు మానసిక సమస్యల నివారణ పై అవగాహన అనే అంశంపై ఓరియంటేషన్ సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ శ్రీనివాసులు నిర్వహించారు.విద్యార్థుల మానసిక సమస్యల నివారణ కొరకు జిల్లాలోని రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా మెడికల్ ఆఫీసర్లకు వారి బృందాలకు, డాక్టర్ పుష్పలత, సైకియాట్రిస్ట్, ఎల్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ పరిమళ, ఇమ్యునైజేషన్ అధికారులు, విద్యార్థులకు కౌన్సిలింగ్ చేసేటటువంటి సేవలు వివరాలను తెలిపారు. టెలి మనస్,, చైల్డ్ కేర్‌హెల్ప్ లైన్‌పై విలువైనటువంటి సమాచారాన్ని వారు వివరించారు. సమయ నిర్వహణసామాజిక అంశాలను లోతుగా చర్చించామన్నారు.

రోడ్డుపై చేపల విక్రయాలు తొలగింపు



నవ తెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో రోడ్డుపై చేపల కొనసాగిస్తుండగా వాటిని జెసీబీతో తొలగించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై క్రయవిక్రయాలను నిర్వహిస్తున్న వాటిని తొలగించారు. చేపల విక్రయాలతో పాటు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు రోడ్డుపై క్రయవిక్రయాలు కొనసాగిస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని కమిషనర్ గణేష్ బాబు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం రోడ్డుకు దూరంగా ప్రయావిక్రయాలు జరుపుకోవాలనితెలిపారు. లేని పక్షంలో ఉన్నపలంగా తొలగించాల్సి వస్తుందని హెచ్చరించారు.

క్రీడలలో ఉన్నతంగా ఎదగాలి



నవతెలంగాణ - మదనాపురం

విద్యార్థి,విద్యార్థినీలు క్రీడలలో మంచిగా ప్రతిభను కనబరుస్తూ ఉన్నతంగా ఎదగాలని తహశీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ ఆటల పోటీలలో ఆయా పాఠశాలల బాల,బాలికలు ప్రతిభను కనబరచి విజేతలుగా నిలిచారు.మదనాపురం, దుప్పల్లి,అజ్జకొలు, కొన్నూర్ గ్రామాలలోని వారు కబడ్డీ,ఖోఖో,షాట్ పుట్,రన్నింగ్,వాలీబాల్ ఆటలను ఆడి విజేతలుగా నిలిచారు.అదేవిధంగా మదనాపురం కేజీబీవి బాలికలు కూడా ప్రతిభను కనపరిచినట్లు వెల్లడించారు. అధికారులు,నాయకుల ఆధ్వర్యంలో కలిసి గెలుపొందిన విజేతలకు సిఎం కప్ లను అందించి అభినందించారు. మూడు రోజులుగా ఆటల పోటీలను నిర్వహించిన ఆయా శాఖల అధికారులను నాయకులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్,ఎస్సై శేఖర్ రెడ్డి,మండల విద్యాధికారి ఫారూఖ్ హుస్సేన్,మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఇరుముడి

నవతెలంగాణ పెబ్బేరు



పెబ్బేరు మిట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో పీవీ లక్ష్మీకాంతాచార్యులు గురు స్వామి ఆధ్వ ర్యంలో గురువారం మిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాల ధరించిన డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, నటరాజ్ గురు స్వామి, ఎం రహీం దర్రావు, డీసీసీ చైర్మన్ ఈ రంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈ సంజీవ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప విగ్రహ ఊరేగింపు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం (హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహాలు ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు శివ స్వాములు అయ్యప్ప స్వామి సలదాత శ్రీధర్ గౌడ్ అయ్యప్ప స్వామి గర్భగుడి దాత గాడి లక్ష్మీనారాయణ ,ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ , ఆత్మకూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,బీజెపి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ , మున్సిపల్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, రవీందర్, వివిధ పార్టీల నాయకులు అయ్యప్ప భక్తులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ లో అకౌంటెంట్, ఏఎన్ఎంలా మెరిట్ లిస్టును వెబ్ సైట్ లో

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా విద్యాశాఖలోని కేజీబీవీలలో ఖాళీగా ఉన్న అకౌంటెంట్ ,ఏఎన్ఎం ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి మెరిట్ లిస్టును వెబ్‌సైట్ నందు పొందుపరిచామని జిల్లా విద్యాశాఖ అధికారి ఘని ఒక ప్రకటనలో తెలిపారు .వెబ్‌సైట్ deoweebly.com జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రదర్శించడం జరిగిందన్నారు. అభ్యర్థులు మీ వివరములు చూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తగిన ఆధారాలతో వ్రాతపూర్వకంగా ఈనెల 16 వరకు తెలియజేయాలని ఆయన కోరారు. అకౌంటెంట్ మూడు పోస్టులకు గాను 145 దరఖాస్తులు, ఏఎన్ఎం నాలుగు పోస్టులకు 167 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.

14న వసతిగృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి

అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



నవతెలంగాణ వనపర్తి రూరల్

ప్రభుత్వ హాస్టల్స్ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మెటిక్ చార్జీలు భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతిగృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ హాస్టల్స్ ,రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు 40 శాతం ,కాస్మెటిక్ చార్జీలు 200% భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతిగృహాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఆ రోజున మండల స్థాయి అధికారులు హాస్టల్స్ నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఈ ముఖ్య అతిథులు వసతి గృహాల్లో సదుపాయాలను, పరిస్థితులను తనిఖీ చేయాలని విద్యార్థులతో మీటింగ్ పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లులను కూడా ఆహ్వానించాలని, వారందరికీ ఆ రోజున మంచి భోజనం ఏర్పాట్లు కూడా చేయించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య ,అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు ,డీసీఓలు, ప్రభుత్వ వసతి గృహాల ప్రిన్సిపల్స్ ,ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు,ఎంపీవోలు అధికారులు, పాల్గొన్నారు.

పెండింగ్ ల ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలి :కలెక్టర్

వనపర్తి జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని రహదారులు భవనంల శాఖ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను క్షేత్రస్థాయికి వెళ్లి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం ,మహబూబ్ నగర్ రోడ్డు చింతల హనుమాన్ దేవాలయం దగ్గర గల రోడ్డు విస్తరణ పనుల్లో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పానగల్ రోడ్డులో కూడా పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో కావలసిన ఏర్పాట్లు పూర్తిచేసి సంక్రాంతి పండగ లోపు వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు కాంపౌండ్ వాల్ తోపాటు ముందు ఉన్నటువంటి కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మించి సీసీ రోడ్డు కూడా వేయాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి కార్యనిర్వాక ఇంజనీర్ దేశ్యా నాయక్, డి ఈ సీతారామస్వామి, తహసీల్దార్ రమేష్ రెడ్డి ,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



17న సీఎం కప్ టోర్నమెంట్

నవతెలంగాణ వనపర్తి రూరల్



సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహించే జిల్లా స్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు కలెక్టరే ట్ కాన్ఫ ఒన్స్ హాల్లో జిల్లాస్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్‌లో బాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లా స్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలు పూర్తయ్యాయని, అక్కడ గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో డిసెంబర్ 17, 18 ,19 తేదీలలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు, క్రీడల నిర్వహణకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యా యులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి ఆయన ఆదేశించారు క్రీడల నిర్వహించబోయే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు. ఈ క్రీడలను విజయవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి సురేష్ ,ఇతర శాఖల జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ రెడ్డి
- రిలే నిరాహార దీక్షలకు మద్దతు



నవతెలంగాణ వనపర్తి రూరల్

సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి యొక్క న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు .గురువారం వారి దీక్షకు మద్దతుగా బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దీంట్లో 19600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడి చాలీచాలని వేతనంతో వారి యొక్క జీవితాలను నెట్టుకొస్తున్నారని వీరిని క్రమబద్ధీకరించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ వారు పట్టించుకోలేదన్నారు. ఈ ప్రజా పాలనలోనైనా వారికి న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుండే ఈ కార్యక్రమం ప్రారంభమైందని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో వీరికి పే స్కేల్ ఇస్తున్నారని ఇక్కడ కూడా అమలు చేయాలని ఆయన అన్నారు. తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్నటువంటి ప్రతి పనిని సమర్థవంతంగా వీరు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే విధులు నిర్వహిస్తున్న కూడా వీరి పనికి తగిన వేతనం అందడం లేదని, ప్రతి ఉద్యోగికి 10 లక్షల రూపాయల జీవిత బీమాతో పాటు ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల లో వెయిటేజ్ కల్పించి 12 నెలల వేతనం ఇవ్వాలన్నారు. మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు భీమన్న నాయుడు, మహేందర్ నాయుడు, శివశంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు వహిద్, శ్రీలత, హేమలత ,తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని బీఆర్ఎస్ ఆందోళన

- రోడ్డుపై బైఠాయింపు
- పోలీసులు బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం
- నాయకులను పోలీస్ స్టేషన్ తరలింపు

నవతెలంగాణ పెబ్బేరు



ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న వనపర్తి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోవడంతో ఉమ్మడి పెబ్బేరు మండల టిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. గురువారం పెద్ద ఎత్తున నాయకులు ప్రజాప్రతినిధులు వనపర్తి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రహదారి పనులు పూర్తి చేయలేకపోవడం విడ్డూరంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కరస్వామి టిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గత ప్రభుత్వంలోని రోడ్డు విస్తరణకు కోట్లాది రూపాయల కేటాయించినప్పటికీ పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. తక్షణమే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ భారీ ఎత్తున టిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. సమస్య ఏదైనా ఉంటే మాట్లాడుకోవాలని రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్ అంతరాయం కలిగించడం సరైనది కాదని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి నచ్చజెప్పి నప్పటికీ వారు వినకుండా రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులు బలవంతంగా వాహనాల్లో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ నందు సైతం టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు సుమతి ఎల్లయ్య, పార్వతీ మహేందర్, ఎల్లారెడ్డి, గోపి బాబు, నాయకులు పెద్దింటి వెంకటేష్, విశ్వరూపం, మధు, వడ్డే రమేష్, మూర్తి, వీరస్వామి, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎవరూ ర్యాగింగ్ జోలికి పోకూడదు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావు
- ర్యాగింగ్ తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది



నవతెలంగాణ వనపర్తి రూరల్

ర్యాగింగ్ అనేది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, విద్యార్థులు ఎవరు కూడా అటువంటి కార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావు లు అన్నారు . గురువారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించిన జిల్లా యాంటీ ర్యాగింగ్ కమిటీ అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవితాల్లో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని కాబట్టి ఎవరు కూడా ర్యాగింగ్ జోలికి పోకూడదన్నారు. మానసికంగానూ, శారీరకంగానూ జూనియర్లను గాని తోటి వారిని గాని వేధించడం రాగింగ్ కిందకి వస్తుందని, అటువంటి చర్యలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. వైద్యవృత్తికి మంచి గౌరవం ఉంటుందని ఎవరు కూడా ర్యాగింగ్ వంటి వాటి జోలికి పోకుండా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వైద్య విద్యార్థుల కోసం ఎంతో వెచ్చిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ర్యాగింగ్ అనేది భవిష్యత్తును నాశనం చేస్తుందని, అందులో ఎవరు తలదూర్చావొద్దని , కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురైనట్లయితే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీలో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఎవరైనా విద్యార్థులు తాము డిప్రెషన్ కు గురైనట్లు భావిస్తే 14416 టెలిమానస్ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. సందర్భంగా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి చర్యలకు పాల్పడితే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని , ఎవరు ర్యాగింగ్ వంటి వాటిల్లో తలదూర్చవద్దని ఆయన సూచించారు. మంచి వారితోనే స్నేహం చేయాలని, చెడు ఉద్దేశాలు ఉన్నవారితో స్నేహం చేయవద్దని ఆయన అన్నారు.వైద్యవృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందని, ప్రతి ఒక్కరు బాగా చదివి సొసైటీ కి మేలు చేయాలని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకలాపాల్లో ఎవరు కూడా జోక్యం చేసుకోవద్దని ఆయన సూచించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల వనపర్తి లో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆక్టివ్ గా ఉందని, ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురైతే కమిటీలో ఫిర్యాదు చేయడం ద్వారా ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అదేవిధంగా ప్రిన్సిపల్ పేషి లోను కంప్లైంట్ బాక్స్ ఉంచినట్లు చెప్పారు. అందరి వద్ద ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు మెడికల్ కాలేజీ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించారు. మహిళా శక్తి ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న మహిళను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సునందిని, తహసీల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ వనపర్తి రూరల్

పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పిల్లల మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని త్వరత గతిన వారి మానసిక సమస్యలను గుర్తించి నిపుణులైన మానసిక వైద్య నిపుణుల దగ్గర కౌన్సిలింగ్ ఇప్పించాలని , వారికి అనుక్షణం ధైర్యం చెబుతూ వారు మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని ఆయన సూచించారు. ఈ వాల్ పోస్టర్ అన్ని విద్యాసంస్థల దగ్గర ఏర్పాటు చేసి పిల్లలందరికీ అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు, డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు యోగా శిక్షణ

నవతెలంగాణ -ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు గురువారం హెల్ప్ సంస్థ ద్వారా విద్యార్థులకు పరీక్ష సమయంలో భయము ఆందోళన గురి కాకుండా యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి, లెక్చరర్ల బృందం, హెల్ప్ సంస్థ నిర్వాకులు శ్రీరామ్, అంజనేయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ల్యాబ్, డయాగ్నోటిక్ సెంటర్ ను తనిఖీ

నవతెలంగాణ వనపర్తి రూరల్

కొత్తకోటలో ప్రైవేటు ల్యాబ్ లను రియు డయా గ్నొస్టిక్ సెంటర్ లను జిల్లా వైద్య అధికారి ఏ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు నిర్వహి స్తున్నటువంటి రికార్డులను పరిశీ లించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించి సర్వీస్ చార్జీలను డిస్ప్లే చేయాలని ఆయన అన్నారు



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ - బల్మూరు

ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అందరం కలిసి విజయవంతం చేద్దామని అన్నారు. అర్హులైన నిరుపేదలు అందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని ఇది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మోడల్ హౌస్ నిర్మాణం ప్రతి మండల కేంద్రంలో నిర్మించడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు.అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలను ఆయన పరిశీలించారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెంట్లవెల్లి

టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీని గురువారం పెంట్లవెల్లి బాలికల ఉన్నత పాఠ శాలలో ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా నారాయణ, అధ్యక్షులుగా టి.కుమార్ స్వామి, ప్రధాన కార్య దర్శిగా జి.ఆంజనేయులు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కొరకు తాము నిరంతరం పోరాడుతామని వారు తెలిపారు. ఎన్నికైన వారికి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ కమిటీ, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రజా పాలన ఇందిరమ్మ దరఖాస్తులను ఇంటింటికి తిరిగి పరిశీలించారు. నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ వెంకటమ్మ పంచాయతీ సెక్రటరీ మోతిలాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గణిత టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - బల్మూరు

రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌కు ఎంపికలో మండల పరిధిలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో కల్వకుర్తి సత్యసాయి మందిరంలో పదో తరగతి విద్యార్థులకు జరిగిన జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి తెలిపారు. జిల్లాలోని 20 మండలా ల నుంచి సెలెక్ట్ అయిన 200 విద్యార్థులు పరీక్ష రాయగా తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక అవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను, గణిత ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని వినతి



నవతెలంగాణ-వెల్దండ

విజయ డైరీలో గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరుతూ మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామ విజయ డైరీ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, కొట్ర విజయ డైరీ చైర్మన్ శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో రైతులు గురువారం ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎండీ చంద్రశేఖర్ రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. పాడి రైతులు సకాలంలో బిల్లులు అందక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ద్వారా పాల బిల్లులు వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని వినతిలో కోరారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్వో ఎస్.జయంతి గురువారం తనిఖీలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆహార పదార్థాల నాణ్యత వహించాలని వారు పాఠశాల సిబ్బందికి తెలిపారు. మధ్యా హ్నం భోజనంలో భాగంగా వారు పాఠశాలలో భోజనాన్ని ఆరగించి భోజన నాణ్యతను తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఎటువంటి లోటు పాటు లేకుం డా ఆహారం అందించాలని వంటగదిలో ఉన్న సామాగ్రిపై కూడా పూర్తి అవగాహనతో ఉండాలని కాల పరిమితిని మించిన సరుకులను ఉపయోగించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పై వేధింపులను అరికడదాం

- కో-ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తెలకపల్లి

పిల్లలపై వేధింపులను అరికడదా మనీ కోనేరు సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆలేరు, పెద్దూర్ గ్రామాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వ ర్యంలో బాలల హక్కులు కపడుదం. పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు నిర్మూలిద్దామనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పై వేధింపులు జరుగుతే 7ఏళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. బాల్య వివాహాలు లేని గ్రామంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు. ఎక్కడైనా పిల్లల అక్రమ రవాణాకు గురైన వెంటనే ట్రోల్ ఫ్రీ 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ కమునిటీ మొబిలైజర్ రజిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన ఎలక్ట్రిషన్ ఏఈ రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలానికి నూతన ఎలక్ట్రిషన్ ఏఈగా రాకేష్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించాడు. గతంలో కొల్లా పూర్ మండలంలో పనిచేస్తూ ఇక్కడికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తానని, మండలంలోని ప్రజాప్రతితుల సహకారంతో ముందు కు సాగుతానని ఆయన తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన గువ్వల నందీశ్వరి

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని గువ్వల నందీశ్వరి గురు వారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహించిన జిల్లాస్థాయి గణిత శాస్త్ర ప్రతిభ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు సి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన గువ్వల నందీశ్వరుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మండల ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు మురళీ మోహనాచార్యులు, ఉపాధ్యాయులు కరుణశ్రీ, శ్రీనివాసులు, చాంద్‌పాష, మల్లేష్‌గౌడ్, భాస్కర్, రవికుమార్, వ్యాయామఉపాధ్యాయుడు భాస్కర్‌ఉన్నారు.



పుట్టుకతో వచ్చే లోపాలను సకాలంలో గుర్తించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పుట్టుకతో వచ్చే లోపాలను వెంటనే గుర్తించి సకాలంలో అవసరమైన చికిత్స అందించడం వల్ల ఆ లోపాలను అధిగమించ వచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీం వైద్యాధికారులకు, సిబ్బందికి సూచించారు. గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ వైద్యాధికారులకు, సిబ్బందికి ఈ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను, అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులను పరీక్షించిన తర్వాత గుర్తించిన అనారోగ్య సమస్యల నుంచి బయట పడేంత వరకు వారిని ఫాలో-అప్ చేయాలని సూచించారు. అనిమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేసి, రక్తహీనతతో బాధపడే విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన చికిత్స చేసి, ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడం, ముఖ్యంగా పోషకాహారం గురించి కౌన్సెలింగ్ చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు అందరికీ సికెల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ భీమా నాయక్, మొబైల్ హెల్త్ టీం వైద్యాధికారులు, విజయ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారిని సర్వే యాప్‌లో పొందుపరచాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులైన ప్రతి ఒక్కరిని సర్వే యాప్‌లో పొందుపరిచారని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సర్వేను పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొని లబ్ధిదారుని ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేశారు.అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ఇప్పటి వరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్‌లైన్‌లో ఎన్ని వివరాలను అప్‌లోడ్ చేశారని ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు



సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించారన్నారు. తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్‌లో పొందుపర్చాలని అధికారులకు సూచించారు.అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులకు ఆయన సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీవో నాగేంద్రం, తహసీల్దార్ జె.కే.మోహన్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్

వరిధాన్యం తీసుకువచ్చే రైతులకు వరిధాన్యపు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్‌గా ఇస్తుందని, అందుకోసం రైతులు సన్న వడ్లను తక్కువ ధర కు అమ్మి నష్టపోవద్దని కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు సూచించారు. గురువారం దేవుని తిరుమలాపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ధాన్యాన్ని తేమశాతాన్ని పరిశీలించారు. తేమ శాతం సరిగ్గా ఉన్నా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అధికారులను ఆయన ఆదేశించారు. సమయానికి లారీలు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం వరి ధాన్యం సంచులపై, దొడ్డు రకం ధాన్యం గుర్తు,సెంటర్ నెంబర్ మార్కింగ్ వేయాలని, తద్వారా మిల్లు యజమానులకు ఎలాంటి సమస్య లేకుండా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ జె.కె.మోహన్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, తదితర అధికారులు ఉన్నారు.



నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. లేబర్ కోడలు రద్దు చేసేవరకు పోరాటం కొనసాగించాలని దానికోసం రాబోయే రోజుల్లో ఎర్రజెండా పార్టీ ఆధ్వర్యంలో మహా ఉద్యమాన్ని నడిపించాల్సిన అవసరం ఉందని అందుకోసం మహాసభల వేదిక అయినా అచ్చంపేట ప్రాంతాల్లో ఈనెల 14, 15 తేదీలలో జరిగే సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ మహాసభలకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదిలి రావాలని నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన వివిధ రకాల రంగాల జనరల్ బాడీ సమావేశంలో ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుందని దీన్ని తిప్పుకొట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, అమాలి సంఘం టౌన్ అధ్యక్షులు రాధాకృష్ణ, పెయింటర్ సంఘం నాయకులు శివశంకర్, జయశ్రీ, శిరీష, వసంత, కృష్ణవేణి, సుజాత, అమీనా, వెంకటమ్మ, జాంగిర్, బి.కృష్ణయ్య వెంకటయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



వంగూరు : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మూడో మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎండి.జాఫర్, కమలాకర్, శేఖర్, బలరాం, కార్మికులు బాలయ్య బాల నారాయణ, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : సీపీఐ(ఎం) మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం) మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణం లో జరుగుతున్న సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి, రాజేష్, డి.శివయ్య, కాకం లక్ష్మయ్య పాల్గొన్నారు.

వెల్దండ : డిసెంబర్ 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో జరుగనున్న సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) నాయకులు కిషోర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్, సీపీఐ(ఎం) నాయకులు పెంటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట


క్రీడలు మానసిక ఉల్లాసంగా కలిగిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎమ్మేసన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూలో సీఎం కప్ క్రీడలు నిర్వహించారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయికి క్రీడాకారులు ఎదగాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, ఎంఈఓ జీవం కుమార్, ఎమ్మేసన్ పాఠశాల చైర్మన్ సీఎం.రెడ్డి, కౌన్సిలర్ సుంకరి బాలరాజు, ఆ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సీఎం కప్ క్రీడలను కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంపీడీవో వెంకట్ రాములు, ఎంఈఓ శంకర్ నాయక్, జిహెచ్ఎం బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీతో పాటు అథ్లెటిక్స్ పోటీ లను నిర్వహించారు. ఈ క్రీడలలో ఫిజికల్ డైరెక్టర్లు ప్రకాష్, పురన్ చంద్, రాఘ వేందర్, సరస్వతి, బాలశ్రీ, బాలస్వామి క్రీడలలో పాల్గొని



విద్యార్థులతో క్రీడలు ఆడించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో గురువారం సీఎం ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఆటల పోటీలను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వావిళ్ళ ఉమ మనీలా సంజీవ్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి ఖజా నాజీమ్ అలీ, మండల నాయకులు వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ,డైరెక్టర్ మట్ట వెంకటయ్య, ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి, ఎంఈఓ చంద్రుడు క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు మొట్ట మొదటిసారి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్‌కు పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో శాలువాకప్పి పూలమాలకు వేసి సత్కరించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను ఉన్నారు.



బ్యాంకర్ల నిర్లక్ష్యం కారణంగానే రైతులకు అందని రుణమాఫీ

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్

నవతెలంగాణ-వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న బ్యాంకర్ల నిర్లక్ష్యం కారణంగానే మరి కొంతమందికి రైతులకు రుణమాఫీ ఆలస్యం అవుతుందని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉమా మనీలా సంజీవ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సింగిల్ విండో బ్యాంకును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు రుణమాఫీ విషయంలో రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీలో 1700 మంది రైతులకు గాను కేవలం 300 మందికిపైగా రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగిలిన 1200 మంది రైతులకు ఆధార్ కార్డు తప్పిదాల కారణంగా రుణమాఫీ జరగలేదని గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె రైతు రుణమాఫీ సమస్య పరిష్కారానికై డీసీసీబీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి సొసైటీ ఆధ్వర్యంలో కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సహకారంతో వ్యవసాయ శాఖ కమిషనర్‌ను కలుస్తామన్నారు. ప్రభుత్వం రైతుల మేలు కోసం అహర్నిశలు పనిచేస్తున్నా బ్యాంకర్ల తప్పిదాల వల్ల రుణమాఫీలో రైతులకు జాప్యం జరుగుతుందన్నారు. రైతంగ సమస్యలు పరిష్కరించడం కోసం అధి కారుల పనితీరుపై అవసరమైతే నిరసన తెలుపుతామన్నారు. ప్రధానంగా వెల్దండ మండలంలోని సింగిల్ విండో బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతుల రుణాల మాఫీ కోసం ప్రత్యేక రుణాల మాఫీకి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, డైరెక్టర్ మట్ట వెంకటయ్య, తిరుపతిరెడ్డి, పంతుల నాయక్, రమేష్, కృష్ణ ముదిరాజ్, తదితరులున్నారు.





పలు అభివృద్ధి పనులపై చర్చ

- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్‌ను కలిసిన వంగూరు మండలానికి చెందిన కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వ్యవసాయ మరియు రైతు కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డిని, సభ్యులు కెవిఎన్.రెడ్డిని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వంగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పండిత్ రావ్ మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందని తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-కోడేరు

మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలి. అదేవిధంగా నోషనల్ ఇంక్రిమెంట్, హెల్త్ కార్డులు తదితర అంశాలపై వారు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాఘవేందర్, ఉపాధ్యాయులు బి.అంజయ్య, (ఏటిపి), శ్రీనివాసచారి, బాలచంద్రుడు, పద్మ రాణి, రాఘవేంద్ర శర్మ, ఎండి.ఉస్మాన్, శ్రీవల్లి తదితరు)లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కింద పడి విద్యార్థి మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

ట్రాక్టర్ కింది పడి విద్యార్థి మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె. శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగమయ్య కాలనీలోని బత్తుల రాములు కుమారుడు నితిన్ తేజ(7). ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. విద్యార్థి స్కూలుకు వెళ్లే సమయంలో తనకు బిస్కెటు తీసుకు రావడానికి షాప్‌కు వెళ్లాడు. ఆ సందర్భంలో అదే మార్గంలో వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఈ విషయం అక్కడ ఉన్న స్థానికులు విద్యార్థి తల్లికి భక్తుల బొగురమ్మ నాకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కపిల మహేష్ తన ట్రాక్టర్ నెంబర్ (ఏపీ 26 ఏఆర్ 3234)ను అతివేగంగా ఆ జాగ్రత్త నడుపుకుంటూ వచ్చే సమయంలో నా కొడుకును ఢీకొట్టడం జరిగిందని, నా కొడుకు ట్రాక్టర్ మధ్య టైర్ల పడి తలపై టైర్ ఎక్కడంతో తల పగిలి మెదడు చెల్లాచెదరం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌పై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

కేజీబీవీ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ - క్రిష్టా

మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కేజీబీవీని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సుదర్శన్ రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చదివించడం జరిగింది. విద్యార్థినులను మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అన్ని రిజిష్టర్ల పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక భోజనాన్ని విద్యార్థినులకు అందించాలన్నారు. భోజనం విషయంలో పూర్తి జాగ్రత్తలు పాటించాలని, వంట సరుకులలో రాళ్ల లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని కూరగాయలు తాజాగా ఉండేటట్లుగా తెచ్చుకోవాలని, వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , వంట సిబ్బందికి తగు సూచనలు సూచించారు. 10వ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో మండల ఎంఈఓ నిజముద్దీన్, ప్రత్యేక అధికారిని షాలిని, ఉపాధ్యాయునీల బృందం తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల వీరంగం

- కుక్కలకాటు బారిన మూగజీవులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలో రోజురోజుకు వీధి కుక్కల వీరంగం పెరుగుతోంది. వీధి కుక్కలు ఎప్పుడు ఎవరికి కరుస్తాయో తెలియక ప్రజలు భయోందోళనకు గురవుతున్న పరిస్థితి దాపురించింది. చిన్నారులు, మూగజీవాలకు ఎప్పుడు కాటు వేస్తాయోననే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన ఉట్కూర్‌లో విధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దాదాపు 15 రోజుల క్రితం గేది దూడ ఎద్దు దూడ కు వీధి కుక్కలు కాటు వేశాయి. వీధి కుక్కలు కాటు వేయడంతో మృతి చెందడం జరిగిందని , పశువుల పెంపకదారులు వాపోతున్నారు. మండలంలోని పెద్ద జట్రం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం కంచి వలలో ఉన్న 50 గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో 50 గొర్రెల పిల్లలు మృతి చెందాయని గొర్రెల పెంపకదారులు, గ్రామస్తులు పేర్కొన్నారు ఇలా వీధి కుక్కల విరంగం సృష్టించడంతో భయాందోళనకు గురవుతున్నామని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాలలో చిన్నారులు, వయసు పైబడినవారు, యువకుల పై వీధి కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయోనని ఆందోళనకు గురవుతున్న పరిస్థితి దాపురించింది.

పెద్దకార్పముల జెడ్పీహెచ్ఎస్‌లో ..
మాదిరి గ్రామ పంచాయతీ ఎన్నికలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పెద్దకారుపాముల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదిరి (మోడల్) గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జియావుద్దీన్ తెలిపారు. ఈ ఎన్నికలు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. అట్టి ఎన్నికలలో సర్పంచ్‌గా కొప్పు నూరి రాజశేఖర్ గెలుపొందారు. వార్డు సభ్యులుగా మల్లేష్, మహాలక్ష్మి, హారిక, చరణ్, సురేష్ గెలుపొందగా గెలిచిన అందరికీ ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జియావుద్దీన్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో ప్రత్యక్షంగా విద్యార్థులందరూ తెలుసు కునేలా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు కూడా విద్యార్థులే అని, రాబోయే కాలంలో ఎన్నికల వ్యవస్థలో పాల్గొనబోయే వీరు ఓటు విలువను తెలుసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగపూర్ చంద్రశేఖర్, స్వామి, శివ లింగం,దేవలక్ష్మి,దయాకర్‌రెడ్డి, జరీనా, మానస,జరీనా తదితరులు పాల్గొన్నారు.

సుంకులమ్మ, దేవమ్మ జాతర..
మహోత్సవంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గ కేటీ దొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో సుంకులమ్మ, దేవమ్మ జాతర మహోత్సవానికి పార్టీ నాయకులతో కలిసి బాసు హనుమంతు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుంకులమ్మ, దేవమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడును గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం దేవస్థాన ఆవరణలో గ్రామ యువకులతో కలిసి కొద్దిసేపు కోలాటం ఆడారు. ఈ సందర్భంగా గ్రామ జాతర సందర్భంగా నిర్వహించిన చేతిరాళ్ల పోటీలకు, డాన్స్ కాంపిటీషన్‌కు బహుమతులను ప్రదానం చేశారు. అంతకుముందు, బాసు హనుమంతు నాయుడుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుంకులమ్మ అవ్వ,దేవమ్మ అవ్వ దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో,అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జయసింహారెడ్డి,మోనేష్,శేఖర్ నాయుడు, తిరుమలేష్,నూర్ పా షా, వెంకటేష్, ఎస్.రాము నాయుడు,రాజు నాయుడు,కొళాయి భాస్కర్, నరసింహులు, తిమ్మప్ప,. రవి,మల్దకల్, జమ్మన్న, నరసింహులు, రాముడు, ప్రహ్లాద్, మౌలాలీ, అంజనేయులు, నరసింహ, కామేష్,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ , యూపీఎస్ ఉర్దూ మీడి యం పాఠశా లలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గురువారం కొనసాగాయి . యూ పీఎస్ పాఠశాలలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి కుళాయిలు ఏర్పాటు చేశారు. జెడ్పీహెచ్ఎస్‌లో మినీ వాటర్ ట్యాంక్ పనులు పూర్తయ్యాయి. కుళాయిలు ఏర్పాటు చేసే పనులు కొనసా గుతున్నాయి. అలాగే మినీ వాటర్ ట్యాంక్ కోసం పైప్ లైన్ నిర్మా ణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి . రేపటి వరకు పనులు పూర్తవుతాయని పనులు చేయించేవారు పేర్కొన్నారు.





నేరాల నియంత్రణలో ..
సీసీ కెమెరాల పాత్ర కీలకం : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో భీష్మ రాజ్ ఫౌండేషన్ సహాయంతో నారాయణపేట పట్టణంలో రూ.5 లక్షలతో 20 అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణపేట పోలీస్ స్టేషన్ లో ఎస్పీ యోగేష్ గౌతమ్, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భీష్మ రాజ్ ఫౌండేషన్ సంస్థ జిల్లా ప్రజల రక్షణార్థం పోలీస్ శాఖకు 20 సీసీ కెమెరాలు డొనేట్ చేసినందుకు సంస్థ చైర్మన్, సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవలు నారాయణపేట జిల్లాకు చాలా అవసరమని జిల్లా అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు ఇంకా చేయాలని కోరారు. జిల్లాలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడు తుందన్నారు. సీసీ కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు ఛేదించడం జరిగిందని అన్నారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్తలు తీసుకోవచ న్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ ను, సభ్యులను జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు.ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు తిప్పన, బాలాజీ, సుదర్శన్ రెడ్డి, మాధవ్, శివరాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వరుసగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల అపహరణ

- వరుస దొంగతనంతో రైతుల్లో గుబులు
- విద్యుత్ సరఫరా లేకా..

నీరందక నారుమళ్లు ఎండిపోయే పరిస్థితి



నవతెలంగాణ - క్రిష్టా

మండలంలోని కుసుముర్తి, తంగడిగి గ్రామాల్లో ఇదే నెల వ్యవధిలో మూడు ట్రాన్స్‌పార్మర్ల నుంచి కాపర్ వైర్‌ను అపహరించారు. మండలంలోని తంగడిగి గ్రామం రైతు పొలంలో బుధవారం మధ్య రాత్రి రాచన్న గౌడ అనే రైతు పొలంలో దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలించి దానిలో ఉన్న విలువైన కాపర్ వైర్ , ఆయిల్ ను అపహరించారు. దీని విలువ దాదాపుగా రూ.2 లక్షలకు పైగానే ఉండవచ్చని రైతులు తెలిపారు. మండలంలోని చుట్టూపక్క గ్రామాల్లో జరుగుతున్న వరుస దొంగతనంతో భయాందోళనకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్లు పోసుకునే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ అపహరించడంతో కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలోనూ ఇదే విధంగా చోరీలు జరిగినా దొంగలను ఇప్పటి వరకు పట్టు కోలేదని రైతులు వాపోతున్నారు. దొంగలు రోజంతా బావుల చుట్టూ తిరుగుతూ ట్రాన్స్‌పార్మర్స్‌ను గమనించి అర్ధరాత్రి వేళల్లో దొంగతనాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా దొంగతనాలు జరిగితే తాము వ్యవసాయం చేయడం కష్టమని వాపోయారు. ఇంకా వారం లోపలనే వరి పొలాల్లో నారు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని, ఈ దొంగతనాలతో పొలాలకు నీరందక తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోయారు. పోలీసులు నిఘా పెంచి దొంగతనాలను నివారించాలని రైతులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ : ఎమ్మార్పీఎస్



వెల్దండ : ఎస్సీ వర్గీకరణ ఉప కులాల న్యాయమైన డిమాండ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ చార్జీ జంగయ్య, నాయకులు పోలే రాజులు అన్నారు. గురువారం వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో వర్గీకరణకు మద్దతుగా మాదిగల పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పుర వీధుల మీదగా ర్యాలీ నిర్వహిస్తూ శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకుందని , ఎన్ని శక్తులు అడ్డు తగి లిన వర్గీకరణ ఆగదన్నారు. గత 30 సంవత్స రాలుగా మందకృష్ణ మాదిగ నల్ల కండువా ధరించి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం వల్ల ఏబీసీడీ వర్గీకరణకు మార్గం పడిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీ కరణ చట్టబద్ధ సాధన కోసం మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడం వల్ల సుప్రీంకోర్టు వర్గీకరణకు మద్దతుగా తీర్పు ఇచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెల లు గడుస్తున్నా ఎస్సీవర్గీకరణ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు.ప్రభుత్వ స్పందించి వర్గీకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి ,యాదగిరి , కిరణ్ ,కా టిక రామస్వామి, ఎర్రయ్య, కొప్పు వెంకటేష్, తక్కల్ల పల్లి శేఖర్, జగన్, పుల్లయ్య, పోలే అశోక్, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి జన్మదినం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



నవతెలంగాణ - బిజినేపల్లి

భారత రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికననే పొందుపరచడం జరిగిందని అదే మాదిరిగా ఎస్సీ వర్గీకరణ కూడా జనాభా ప్రాతిపదికననే చేసి ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. బిజినపల్లి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు కారిగల్ల దశరథ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ "డా. బీ ఆర్ అంబేద్కర్ ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం చేకూరాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరిచారని, గత డెబ్బై ఏడు ఏళ్లుగా ఎస్సీ రిజర్వేషన్లు తెలుగు నేల మీద కేవలం ఒక్క కులానికే పరిమితం అయ్యాయని అన్నారు.జనాభా శాతాన్ని మించి రిజర్వేషన్లను పొందడం వల్ల ఒక్క మాల సామాజిక వర్గమే అన్ని రంగాల్లో లబ్ది పొందిందని అన్నారు. జనాభాకు తగినట్టుగా రిజర్వేషన్లు లభించని మాదిగ ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బీసీ రిజర్వే షన్లలో వర్గీకరణ ఉన్నట్లుగానే ఎస్సీ రిజర్వే షన్లలో కూడా వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం జరిగిందని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సిద్ధపడిన సమయంలో కొంత మంది స్వార్థపరులు అడ్డుకోవడానికి ప్రయత్ని స్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరే కించడం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడ వడమే అవుతుంది. ప్రపంచంలో పక్క వాడికి న్యా యం జరగకుడదనే అక్కసుతో జరుగుతున్న ఏకైక ఉద్యమం మాలలదే అని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకొని చరిత్రలో మనువాదులుగా మాలలు మిగిలిపోవద్దని అన్నారు. ఎస్సీ వర్గీకరణను పరి ష్కారం చేసుకొని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన ఏక సభ్య కమిషన్ జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకర ణను అమలు జరిగేలాచూడాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా పాలేపు శ్రీహరి మాదిగ, అధికార ప్రతినిధిగా బొట్క రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కరీగాళ్ల రాజు మాదిగ , ఉపాధ్యక్షులుగా లెట్ల అశోక్ మాదిగ,మంద విజయ్ మాదిగ, కార్యదర్శులుగా కర్ణుడు, రాములు, ఉషన్న, ఉదయ్, ప్రచార కార్యదర్శులుగా కృష్ణయ్య, బొట్క హరికృష్ణ, గుబ్బ రాము, గుంత భాస్కర్, సభ్యు లుగా దొబ్బరి రాజు, డొక్కు మల్లేష్, గొర్ల పిలిప్, బోనాసి రాములు, వట్టెం అంజిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టైగర్ జంగయ్య, ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ గుట విజ య్, జిల్లా కో కన్వీనర్ కరీగాళ్ల దశరతం, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సొట కాశిం,ఎంఈఎఫ్ జిల్లా నాయకులు మంగి విల్సన్, ఎమ్మార్పీఎస్ నాయ కులు గోల్కొండ ప్రవీణ్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మంగిరాజు, కరీగాళ్ల రాజు, ఎంఎస్‌పీ నాయకులు మద్దిలేటి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో ..
నాణ్యత పాటించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోనీ గ్రౌండ్ హై స్కూల్ గురువారం మధ్యాహ్న భోజనంలో పురుగులు, రాళ్ల రావడంతో విద్యార్థులు పిడిఎస్యు నాయకులతో కలిసి ఆందోళన చేశారు. అన్నాన్ని మళ్లీ వడించారు. ఈ విషయం పై పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పురుగులు రాలు రావడం సిగ్గుచేటని అన్నారు. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, అందుకని వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని కోరారు. ఇలాంటి విషయం పున రావృత మైనచో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేనిచో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయాలని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు పార్వతి, సాగర్ నాయకులు విష్ణు, రేణుక, అంజి, వైశాలి, నర్సింహాలతో పాటు మిగితా నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గురువారం ఎస్సై ఎం.రాములు శ్రీమణికంఠ జూనియర్ కాలేజ్ లో పోక్సో చట్టం,యాంటీ డ్రగ్స్,దొంగతనాలు, బాల్య వివాహాల,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, కాలేజీ సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం కాలేజ్ యాజమాన్యం మరికల్ నూతన ఎస్సై ఎం రాములు శాలువాతో సన్మానించారు.

నేటి నుంచి ..
పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో వెలసిన పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. 13న స్వామి వారి ఊరేగింపు, 14న పవమాన హెూమం, 15న సాయంత్రం మూడు గంటలకు పల్లకీసేవ, ఆరు గంటలకు రథోత్సవం నిర్వహించనున్నారు. 16న వాహన సేవ, 17న చక్రతీర్థ స్నానం, 19న సాయంత్రం ఆరు గంటలకు కల్పవృక్ష వాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయం నిర్వాహకులు తెలిపారు.

రేపటి నుంచి రాజమూర్
ఆంజనేయస్వామి ఉత్సవాలు

- 16న ఉదయం రథోత్సవం



నవతెలంగాణ - మక్తల్

మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో వెలిసిన రాజమూర్ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు అర్చకులు శ్యాంసుందర్ జోషి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 14న పల్లకీసేవ, గంగా జల స్నానం, 15వ తేదీ ఆదివారం సాయంత్రం ప్రభోత్సవం, 16వ తేదీ సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేరోజు సాయంత్రం పాల ఉట్లు ఉంటాయని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

ఏటీఎంకు అడ్డంగా ఫ్లెక్సీలు..

• ఇబ్బందుల్లో చిరువ్యాపారులు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకుల ఫ్లెక్సీ నంబర్ వన్ ఎటీఎంకు అడ్డంగా ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల సంస్కృతి ప్రజలకు వాహనాలు, చిరు వ్యాపారస్తులకు ఇబ్బందిగా మారుతోంది. మల్దకల్ ఆదేశిలా క్షేత్రం బ్రహ్మోత్సవాలలో ఇలాంటి పార్టీ నాయకుల ఫ్లెక్సీలు కట్టి వ్యాపారస్తులను చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. రహదారుల వెంట ఖాళీ స్థలం చూసుకుని కట్టాల్సిన ఫ్లెక్సీలు వ్యాపారస్తుల షాపుల ముందు ప్రభుత్వ కార్యాలయాలు పేర్లు కనపడనట్లు నంబర్ వన్ ఏటీఎం ప్రతి ఒక్కరికీ అవసరం పడే డబ్బుల మిషన్ ఏటీఎం కనపడకుండా కట్టడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వ్యాపారస్తులు పేర్కొం టున్నారు. ఆ పార్టీ వాళ్లు కట్టారని ఈ పార్టీ వాళ్లు అందరూ కలిసి బ్రహ్మోత్సవాలను ఫ్లెక్సీల బ్రహ్మోత్స వాలుగా మార్చే విధంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కలెక్టర్ , ఎస్పీ , తదితరులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆలయంలో మూలరాముల పూజలు



నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమానికి ఉడిపి ఫలమారు మఠాధిపతులు విద్యాధీశతీర్థ స్వాముల వారిచే స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మూల రాముల పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. దశవిధ హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత కలిగి ఉండాలన్నారు.ఆదిశిలపై వెలసిన తిమ్మప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రార్థించారు. అనంతరం తిమ్మప్ప స్వామి దేవాలయంలో మంగళహారతులు సమర్పించారు. అనంతరం ప్రహ్లాదరావు తండ్రి స్మారకార్థం కావేరమ్మ సేతు రామారావు పేరున పద్మావతి ప్రహల్లాదరావు సొంత స్థలం వేద పాఠశాల భవనం దాదాపు నాలుగు కోట్ల విలువ గల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాలు తాళం స్వామీజీకి అందజేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈఓ సత్య చంద్రారెడ్డి , మధుసూదనాచారి, రమేష్ , రవి , మద్వేష్, పట్వారి , అరవి ంద రావు , మధుసూదన్‌రెడ్డి , గడ్డం కృష్ణారెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , చంద్రశేఖర రావు , బాబురావు, వెంకోబారావు, కైలాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు



నవతెలంగాణ - మల్దకల్

సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ చేయాలని గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్‌లో చేస్తున్న సమ్మెకు మూడవ రోజున మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు.. గురువారం బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదని అన్నారు. కేంద్రప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం చేకూరిస్తే పర్మినెంట్ చేయవచ్చని అన్నారు. గత ఏడాది సమ్మె చేస్తున్న సర్వ శిక్ష ఉద్యోగులు రేవంత్ రెడ్డి దీక్ష సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్నీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారికి ప్రమాద బీమా కింద ఇరవై లక్షలు, ఆరోగ్య బీమాకు రూ. 5 లక్షలు, ఆరు నెలలు ప్రసూతి సెలవులు , పదవి విరమణ బెనిఫిట్స్ కింద రూ.15 లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటె, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, ఐటీ సెల్ కో కన్వీనర్ చిత్తారి కిరణ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలాకృష్ణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, పార్లమెంట్ కోకన్వీనర్ శ్యామ్, రాష్ట్ర ఎడ్యుకేషనల్ కన్వీనర్ తిరుమల్, బీజేపీ సీనియర్ నాయకులు పాండురెడ్డి, గాంజాసాయి, చంటి పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు



నవ తెలంగాణ - ధరూరు

జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో గురువారం సీఎం కప్ ఆటల, పోటీలు దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా ధరూర్ మండల స్థాయి సీఎం కప్ పాటల పోటీలు 11, 12 తేదీలలో ధరూర్ మండల హెడ్ క్వార్టర్ లోని హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు కబడ్డీ , ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పాటల పోటీలు ఘనంగా ముగిశాయి. వాలీబాల్ ఉమెన్స్ ఫస్ట్ ప్రైజ్ ధరూర్, సెకండ్ ప్రైజ్ ఉపేర్ , కబడ్డీ ఉమెన్స్ ఫస్ట్ ధరూర్ , సెకండ్ రేవులపల్లి , ఖోఖో ఉమెన్స్ ఫస్ట్ ధరూర్ , సెకండ్ రేవులపల్లి , ఖోఖో మెన్స్ ఫస్ట్ ప్రైజ్ , సెకండ్ ఉపేర్ , కబడ్డీ మెన్స్ ఫస్ట్ ప్రైజ్ పుట్యేర్ , సెకండ్ ధరూర్ , వాలీబాల్ ఫస్ట్ , మార్లబీడు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం ప్రతాపరెడ్డి , ఎంపీడీవో, ఎంపీఈఓ , ఎంఈఓ రవీంద్ర బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు . ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాసులు , రేవుల పల్లె పీడీ నగేష్ బాబు, ఉపేర్ పీడీ వెంకట్రాములు , మార్లబీడు పీడీ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభోత్సవం

నవతెలంగాణ - మల్దకల్



మండలకేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా గురువారం శ్రీవారి ఉత్సవ విగ్రహాలతో హనుమత్ వాహనంచే బోడి ప్రభలో వీధుల గుండా వాల్మీకి పూజారులు, అర్చకులు ఊరే గింపు నిర్వహించారు. దశమి కట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీ యులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సాయంత్రం శ్రీ గిరిశాచల యోగేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాకారులు రామలింగయ్య, రాఘవేంద్రచారి తదితరులు లలిత సంగీత కళ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత ఉండాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గోదాంలో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్ర పరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను గురువారం కలెక్టర్ , సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తని ఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలి

• కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పగడ్బందీగా, ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. గ్రూప్ -2 పరీక్షలను 15,16 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10:00 గంటల నుంచి12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్‌లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిం చేందుకు 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 25 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,5 మంది రూట్ ఆఫీసర్లు,5 జాయింట్ రూట్ ఆఫీసర్స్,5 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 26 అబ్జర్వర్స్,74 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియ మించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్‌లను తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమయా నుకూలంగా వ్యవహరించాలన్నారు. ప్రతి చీఫ్ సూపరిం టెండెంట్ వారీ పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయానికి ముందుగా ప్రశ్న పత్రాలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిటింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్షా కేంద్రంలో మాలీప్రాక్టీసు లేదా అనధికార కార్యకలాపాలను కాకుండా చూసు కోవాలన్నారు. ప్రతి అధికారికి ఐడీ కార్డు ఉండాలి,ఐడీ కార్డ్ లేని వ్యక్తులను పరీక్షా కేంద్రంలో అనుమతించరాదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు.



పరీక్షలు జరిగే సమయాల్లో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సులను నడిపిం చాలని ఆర్టీసీ అధికారులను ఆదేశిం చారు. అభ్యర్థులు సకా లంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. ఆలస్యమైన వారికి ఎట్టి పరిస్థి తులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్‌లు, చేతి గడియారాలు తీసుకు రాకూడదన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహి ంచిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచి ంచారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజర య్యే అభ్య ర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని పద్ధతులు పాటించి జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశి ంచారు. ఈ సమా వేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎ.ఆర్ డీ.ఎస్పీ టీ.నరేందర్ రావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల కాస్మోటిక్ చార్జీల పెంపు : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమానికి పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14 శనివారం జిల్లాలోని అన్ని విద్య సంస్థలలో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గురువారం కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదం డ్రులతో కలిసి భోజనం చేస్తారని, అందుకు అను గుణంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని సూచించారు. విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్య మైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్య మైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావ రణంలో విద్యా బోధనలు అందించుటకు కృషి చేస్తుం దని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థితి గతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తూ ఉన్నామని తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ , నర్సింగరావు, జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎస్సి వెల్ఫేర్ సరోజా, ప్రిన్సిపల్స్, అన్నిసంక్షేమ శాఖల వార్డెన్లు పాల్గొన్నారు.



రైస్‌మిల్ ప్రారంభోత్సవంలో ..

బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని అంబుసా రైస్ మిల్‌ను గురువారం జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు హాజరై బటన్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడును సీనియర్ మండల నాయకులు , యజమాని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జయసింహారెడ్డి, నూర్ పాషా, ఎస్.రాము , బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, కొళాయి భాస్కర్, రాజు నాయుడు, సామేలు, నరసింహులు, పరమేష్, కృష్ణ, రవి, రాముడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి పత్రికకు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గురువారం అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ కుమార్తె పెళ్లి పత్రికకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో వివాహ వేడుకలు వైభవంగా జరగాలని ఆ భగవంతుని దీవెనలు నూతన వధవరులకు ఉండాలని, ఇరువురు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తూలాలని ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ , రాజు , నారాయణ , రామాం జనేయులు , నరసింహ , ఆదాము బిసన్న , ఉమాపతి నాయుడు , కాంగ్రెస్ కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

• జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ ఎం.ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. గట్టు మండలంలోని మాచర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. అనంతరం గట్టు మండలంలోని బోయలగూడెం ఎం పీహెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని 9, 10 వ తరగతి విద్యా ర్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు. పదవ తరగతి పాస్ కావడానికి పాటించాల్సిన మెలకువలు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనం తరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అలాగే పాఠశాలలోని వంటగదిని పరిశీలించి పారిశుద్ధ్యంపై ఆరా తీశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని , నాణ్యమైన ఆహారం, విద్య అందించాలని, తాగునీటిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డీసీపీఓ అధికారి నర్సింహులు, జిల్లా కోఆర్డినేటర్ జ్యోత్స్న, ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్,హెచ్ఎం శ్రీధర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి గురుకుల సమస్యలు

• బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ జిల్లాలోని గురుకుల బాట కార్యక్రమ వివరాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వివరించినట్లు బీఆర్ఎస్వీ జోగులాంబ గద్వాల జిల్లా కో ఆర్డినేటర్, గురుకుల బాట జిల్లా ఇన్‌చార్జీ కురువ పల్లయ్య తెలిపారు. గురువారం హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గురుకుల బాట కార్యక్రమంలో గురుకులలు, వసతి గృహాలు కేజీబీవీలు, మిడ్ డే మీల్స్ కు సంబంధించిన పరిస్థితులపై కేటీఆర్‌కి వివరించినట్లు తెలిపారు. నడిగడ్డ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలపై, విద్యా వ్యవస్థ పై పోరాటం చేసి మౌలిక వసతులు కల్పించే వరకు ప్రభుత్వ లోపాలను ప్రజలకు చేరేవరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించలేదని, సరైన భోజనం పెట్టడడం, నాణ్యమైన కూరగాయలతో వంట కూడా వండిపెట్టే పరిస్థితి లేదని అన్నారు. 35 మంది కలిపి రెండే బాత్రూంలు ఉన్న పరిస్థితి జిల్లాలో నెలకొందని అన్నారు. జిల్లాలోని గురుకులాలలో, వసతి గృహాలలో, కేజీబీవీలలో తాగునీటి సౌకర్యం లేదని, వంటగదులు సరిగా లేవని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, బాత్రూంలో టాప్స్ లేవని అన్నారు.లెట్రిన్లలో కుండీలు పగిలిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి దాపురించిందని అన్నారు. నల్లాల్లో నీళ్లు రాకపోవడంతో అపరిశుభ్రత పరిస్థితులు ఉన్నాయని, కొన్ని వసతి గృహాలలో రెండు,మూడు బాత్రూంలే ఉన్నాయని వివరించారు. పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంట సామాన్లు పాతబడిపోయాయని, బియ్యం ముగ్గిపోయి ఉన్నాయని, నిలువ చేసే గదులు సరిగా లేకపోవడంతో అన్ని సరుకుల పైన బూజుపట్టే పరిస్థితి ఉందని అన్నారు. దీంతో ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం చాలా ఉందని, మౌలిక వసతులు దారుణంగా ఉన్నాయని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వివరించినట్లు తెలిపారు.



మహారాజశ్రీ అడీషనల్ సీనియర్ సివిల్ జడ్జి, గద్వాల

I,A, NO. 334 OF 2024
IN
O.S. NO. 141 OF 2016

Between
భీమన్న మరియు ఇతరులు ...వాదులు
మరియు
గడ్డెప్ప మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
6. పెద్ద రామయ్య తండ్రి కీ.శే. గడ్డెప్ప వయస్సు 50 సం.లు
9. నర్సమ్మ తండ్రి కీ.శే. గడ్డెప్ప, వయస్సు 48 సం.లు,
10. అంజనమ్మ తండ్రి కీ.శే. గడ్డెప్ప మయస్సు 44 సం.లు
11. నాగలక్ష్మీ తండ్రి కీ.శే. గడ్డెప్ప వయస్సు 36 సం.లు
16. రంగమ్మ తండ్రి కీ.శే. ఎల్లప్ప, వయస్సు 42 సం.లు,
17. నాగలక్ష్మీ తండ్రి కీ.శే. ఎల్లప్ప, వయస్సు 34 సం.లు,
18. హనుమంతమ్మ తండ్రి కీ.శే. ఎల్లప్ప, వయస్సు 32 సం.లు నివాసము చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామము, గట్టు మండలము

పై కేసులో వాదులు అగు బీమన్న మరియు ఇతరులు, ప్రతివాదులైన పైతెలిపిన 1) పెద్ద రామయ్య, 2) నర్సమ్మ 3) అంజనమ్మ, 4) నాగలక్ష్మీ, 5) రంగమ్మ, 6) నాగలక్ష్మీ, 7) హనుమంతమ్మ మరియు ఇతరులు మీ పైన Declaration of title దావాను దాఖలు చేయడం జరిగినది. పైన తెల్పిన దావాలో మీరు ఉద్దేశపూర్వకంగా కోర్టు నోటీసులు తీసుకోవడం లేదు. కావున మీరు తేది 19-12-2024 ఉదయం 10.30 లకు పైన తెల్పిన కోర్టునందు మీరు కాని మీ తరపున వకీలుగాని హాజరు అయి మీయొక్క అభ్యంతరములు తెలుపగలరు లేని పక్షమున మీకు పరోక్షంగా చట్టం అనుగుణంగా కోర్టు తీర్పు పరిష్కరించబడును.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు,
కె.క్రిష్ణమోహన్ రెడ్డి
వాదుల తరపు అడ్వకేట్, గద్వాల
సెల్: 9440788424

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - మల్దకల్

పవిత్ర మృతికి కారణమైన.. నిందితుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని మద్దెలబండ గ్రామానికి చెందిన పవిత్ర గత మూడు రోజుల క్రితం ఉరేసుకొని మృతి చెందిన విషయం విధితమే. గురువారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని బాసు హనుమంతు నాయుడు అన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఘోరాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పవిత్ర మృతికి కారణమైన నిందితున్ని కఠినంగా



శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోనేష్, శేఖర్ నాయుడు,నూర్ పాషా, రాజు నాయుడు, తిరుమలేష్, సా మేలు, రాముడు, హనుమన్న, ఆంజనేయులు, రాజు, కృష్ణ, వెంకటేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో.. గోంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - ధరూర్

కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామంలో తిమ్మప్ప నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నందిన్నె గ్రామ నాయకులు వెంకన్న,వన్నప్ప తదితరులతో పాటు జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు ప్రేమ్ రాజ్, చిన్న రాముడు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

